# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఆర్టీసీ సిబ్బంది

- ఆధైర్య పడవద్దు ఆర్టీసీ అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే.. డాక్టర్ మట్టా




**సత్తుపల్లి ఏప్రిల్25(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,రవాణా శాఖ

మిగతా 2 లో...




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

ఆదివారం | 26 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 5





# రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు...

- - రాయిగూడెం 'ప్రజా దర్బార్'లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడి
- - న్యాయమైన సమస్య అయితే పరిష్కరించే బాధ్యత తనదేనని హామీ

**నేలకొండపల్లి, ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి :** ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదన్నదే ఈ ప్రజా ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పాలేరు నియోజకవర్గంలో వినూత్నంగా చేపట్టిన 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని శనివారం రాయిగూడెం క్లస్టర్ పరిధిలో నిర్వహించారు. రాయిగూడెం, అజయ్ తండా, చెరువుమాదారం, మంగాపురం తండా, అప్పలనరసింహపురం, బుద్ధారం, కట్టుకాచారం, కొంగర, రాజారాం పేట, భైరవునిపల్లి గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజలతో మంత్రి పొంగులేటి ముఖాముఖి భేటీ అయ్యారు.

**– పారదర్శక పాలన – ప్రజల ముంగిటకే యంత్రాంగం**

గతంలో ప్రజలు తమ గోడు చెప్పుకోవడానికి సరైన వేదిక లేక ఇబ్బందులు పడ్డారని, కానీ నేడు అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు వింటున్నారని మంత్రి తెలిపారు. "ఇది కేవలం ఒక రోజు కార్యక్రమం కాదు, నిరంతరం జరిగే ప్రక్రియ. మీ కష్టాలను వినే చిత్తశుద్ధి

మిగతా 2 లో...

# బిటి రోడ్డు నిర్మాణానికి 2కోట్ల 50లక్షలు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం



**చింతకాని ఏప్రిల్25 ప్రజాజ్యోతి ప్రతినిధి:** జగన్నాధపురం, నరసింహపురం, గ్రామ, రైతులు ప్రజలు మరియు చింతకాని మండల ప్రజానీకం, రైతులకు ప్రజలకు ఆనందదాయకమైన శుభవార్త ఎన్నో ఏళ్లుగా రైతులు, ప్రజలు ఇబ్బంది పడుతున్న సమస్యను రెండు గ్రామాల రైతులు, ప్రజలు డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువెళ్లిగా వారు స్పందించి రైతులకు,ప్రజాసేవ కొరకు రోడ్డు ని మంజూరు చేసారు.గత పంచాయతీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీనినిలబెట్టుకుంటూ ,మల్లు నందిని భట్టి విక్రమార్క ఈ పనికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ హామీని కార్యరూపం దాల్చేలా నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి, హర్షం వ్యక్తం చేసిన జగన్నాధపురం, నరసింహపురం చింతకాని మండల గ్రామ ప్రజలు.జగన్నాధపురం గ్రామంలోని బీసీ కాలనీ.వైఎస్ఆర్ విగ్రహం వద్ద నుండి నర్సిపురం రైల్వే అండర్ బ్రిడ్జి వరకు సుమారు రూ.2 కోట్లు 50 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఎస్టిమేషన్

మిగతా 2 లో...

# సమాజసేవలో యువత ముందు ఉండాలి

- మున్సిపాలిటీ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం



**మధిర ప్రజా జ్యోతి** పట్టణంలోని అంబేద్కర్ సెంటర్, పాత గవర్నమెంట్ హాస్పిటల్, వేప చెట్టు సెంటర్ శివాలయం దేవాలయం రోడ్డు లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మధిర మున్సిపాలిటీ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం, మధుర టౌన్ ఎస్ఐ నవిత, మధిర పట్టణ

మిగతా 2 లో...

# నగరంలో ట్రాఫిక్ నిబంధనల అమలుపై సూచనలు, సలహాలు

- ట్రాఫిక్ ఏసిపి బి. శ్రీనివాసులు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** ఖమ్మం నగర ప్రజలులకు,వ్యాపార సంస్థల యజమానులు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, దీనిని బాధ్యతగా స్వీకరించాలని ట్రాఫిక్ ఏసిపి బి.శ్రీనివాసులు స్పష్టం చేశారు.నగరంలో పెరుగుతున్న వాహనాల రద్దీని, ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని, అందరికీ సురక్షితమైన ప్రయాణ వాతావరణాన్నికల్పించేందుకు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. నగరంలోని దుకాణాల యజమానులకు ప్రత్యేక సూచనలు జారీ చేశారు.ముఖ్యంగా వ్యాపార సంస్థల యజమానులు తమ సొంత వాహనాలను లేదా కస్టమర్ల వాహనాలను రోడ్ల పైన,ఫుట్‌పాత్‌ల పైన ఇష్టానుసారంగా పార్కింగ్ చేయవద్దని ఆయన హెచ్చరించారు. షాపుల ముందు వాహనాలను క్రమపద్ధతిలో కాకుండా,అస్తవ్యస్తంగా నిలపడం వల్ల పాదచారులకు, పాఠశాల విద్యార్థులకు, ఇతర వాహనదారులకు




మిగతా 2 లో...

## బిటి రోడ్డు నిర్మాణానికి 2 కోట్ల 50 లక్షలు మంజూరు చేసిన డిప్యూటీ సిఎం



(మొదటి పేజీ తరువాయి... )

సిద్ధం చేస్తున్నారు. ఇది గ్రామ అభివృద్ధికి మరో కీలక అడుగు.రైతులు తమ పొలాలకు వెళ్లడానికి, వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ కు తరలించడానికి పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో రైతుల సౌకర్యార్థం నిర్మించ తలపెట్టిన నూతన రోడ్డు పనులను అధికారులు ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు వర్షాకాలంలో బురదమయంగా మారుతున్న దారి వల్ల , ట్రాక్టర్లు వెళ్లడం కష్టతరమవుతోందని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.అధికారులు ఈ దారి పొడవునా పర్యటించి, రోడ్డు వెడల్పు మరియు కల్వర్టులు ఎక్కడ అవసరమో మ్యాపింగ్ చేశారు. ప్రత్యేక నిధులతో నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.పరిశీలన అనంతరం అధికారులు మాట్లాడుతూ.. "రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. పొలాలకు వెళ్లే దారిని త్వరగా పూర్తి చేసి, రైతులకు రవాణా ఇబ్బందులు లేకుండా చేస్తాం. ఈ పరిశీలన నివేదికను ఉన్నతాధికారులకు పంపి, వెంటనే పనులు ప్రారంభమయ్యేలా చూస్తాం," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో... ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నన్నక శ్రీనివాసరావు, రైతులు తోటకూరి అప్పారావు, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, జగన్నాధపురం గ్రామ సర్పంచ్ తాళ్ళూరి స్వప్న రమేష్, నరసింహపురం గ్రామ సర్పంచ్ లోయ ఉపేందర్,వార్డ్ సభ్యులు తోటకూర హరీష్, గమిడి శ్రీను,రైతులు బండి సైదేశ్వరావు,బండారుపల్లి మురళి, తోటకూరి సైదేశ్వరావు ,తన్నీరు పుల్లారావు, దొడ్డ అచ్చయ్య, మాజీ వార్డ్ సభ్యులు లంజపల్లి శ్రీను,. కర్రీ వెంకటేశ్వర్లు, అలవాల వెంకటేశ్వర్లు, అలవాల నాగేశ్వరరావు,గమిడి ప్రసాద్, గ్రామ పెద్దలు మరియు రైతులు, తదితరులు. పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఆర్టీసీ సిబ్బంది

(మొదటి పేజీ తరువాయి... )

మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యుల ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికుల కోసం సుదీర్ఘ చర్చలో పూర్తిగా ఫలించడంతో,రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఖమ్మం జిల్లా డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ, రవీందర్,కాంగ్రెస్ నాయకులకు తో కలిపి ఆర్టీసీ డిపోలో సంబరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అందరూ కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పూలు పాలాభిషేకం చేసినారు. అనంతరం డాక్టర్ మట్టా మాట్లాడుతూ చర్చలు అనంతరం ఆర్టీసీ ఉద్యోగులు సంతోష పడే విధంగా ఫలించాలని ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రతి ఒక్కరు లబ్ధి పొందుతారని, ఆర్టీసీకి అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతి చెందటం పట్ల సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ నాయకులు, మున్సిపల్ చైర్ పర్సన్ రహనా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఐదు మండలాల మండల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ సర్పంచ్ లు, ఉప సర్పంచ్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మహిళలు విరివిగా పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం చేసిన జగంధ పురం గ్రామ సర్పంచ్



**చింతకాని ఏప్రిల్25 ప్రజాజ్యోతి** జగన్నాధ పురం గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో చలి వేంద్రం రిబ్బన్ కట్ చేసి ఓపెనింగ్ చేసిన గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న ఈ కార్యక్రమానికి. మత్తేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున. గ్రామ ఉపసర్పంచ్ అలవాల శ్రీదేవి. గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణమాచారి. వార్డు సభ్యుల తోటకూరి హరీష్. గ్రామ పెద్దలు తోటకూరి నాగేశ్వరావు. తాళ్లూరి రమేష్. మండేపూడి కిషన్ రావు. మండేపూడి విజయ్. అలవాల నాగేశ్వరావు. గుడిపూడి నరసింహారావు. బండారుపల్లి రంగారావు. కాశీ మాల శ్రీను. గమ్మిడి ప్రసాద్. కాశీ మాల గోపి. కొండ. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు...






(మొదటి పేజీ తరువాయి... )

ఈ ప్రభుత్వానికి ఉంది కాబట్టే ధైర్యంగా మీ మధ్యకు రాగలుగుతున్నాం" అని ఆయన పేర్కొన్నారు.

**– క్లస్టర్ల వారీగా.. క్షుణ్ణంగా పరిష్కారం**

ప్రజా దర్బార్ ను కేవలం సభలా కాకుండా, ప్రతి పంచాయతీకి ఒక క్లాస్ రూమ్ కేటాయించి అధికారులను కూర్చోబెట్టడం ద్వారా సమస్యలను లోతుగా అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. స్పాట్ లోనే పరిష్కరించే వీలున్న సమస్యలను వెంటనే తేల్చేయాలని, మిగిలిన వాటికి వారం, నెల, మూడు నెలల చొప్పున గడువు నిర్ణయించి పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

**–రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి**

"రాజకీయాలు ఎన్నికల వరకే. గెలిచిన తర్వాత ప్రభుత్వం అందరిది. అడిగిన పని న్యాయమైనదైతే, ప్రజలకు ఉపయోగపడేదైతే తప్పకుండా పూర్తి చేస్తాం" అని మంత్రి వివరించారు. ఈ నియోజకవర్గంలో చేస్తున్న ఈ ప్రయోగం రేపు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అమలు చేయడానికి ఒక నమూనాగా నిలుస్తుందని ఆకాంక్షించారు.

**శాఖల వారీగా సమీక్షలు**

ఈనెల 27వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ, హౌసింగ్ శాఖలపై కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమీక్షలు నిర్వహించనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి సమస్యలను పారదర్శకంగా, వడివడిగా పరిష్కరించి ప్రజలకు మేలు చేకూరుస్తామని హామీ ఇచ్చారు.

**– ప్రజల ఆశీస్సులే నా బలం**

"మీరు మనస్ఫూర్తిగా ఆశీర్వదించి నన్ను గెలిపించారు. మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ కష్టాలను తీర్చాల్సిన బాధ్యత నాపై ఉంది. అసాధ్యమైన హామీలు నేను ఇవ్వను కానీ.. మీరు అడిగే సమస్య న్యాయమైనదైతే దాన్ని పూర్తి చేసే బాధ్యత నాది" అని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు,ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు.

## సమాజసేవలో యువత ముందు ఉండాలి

(మొదటి పేజీ తరువాయి... )

కాంగ్రెస్ నాయకులు మిరియాల వెంకటరమణ గుప్తా, మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ కోన ధని కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం టౌన్ ఎస్సై నవిత మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో రోడ్లపై ప్రయాణించే బాటసారులు, వృద్ధులు, కార్మికులు ఎప్పుడు రద్దీగా ఉండే ప్రాంతంలో దాహంతో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ చలివేంద్రం ఉపయోగపడుతుందని తెలిపారు. వేసవిలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నందున ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మానవ సేవకు నిదర్శనమని, మరింత మంది ముందుకు వచ్చి సామాజిక సేవలో భాగస్వాములు కావాలని కోరారు. నిర్వాహకులు ఎస్ నాగేశ్వరరావు మాట్లాడుతూ.చలివేంద్రం ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జస్మిత ప్లాంట్ శ్రీను కౌన్సిలర్ మోదుగు బాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు మహ్మద్ జావేద్ సంతాప సభ

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ, నగర కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు నూతి సత్యనారాయణ, నాగండ్ల దీపక్ చౌదరి ల అధ్యక్షతన నేడు నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు మహ్మద్ జావేద్ సంతాప సభ కార్యక్రమము కలదు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ కేంద్ర మంత్రి వర్యులు,రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి,పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు తదితర ముఖ్య నాయకులు పాల్గొనెదరు.శ్రేణులు అందరు సకాలంలో విచ్చేసి కార్యక్రమమును జయప్రదం చేయగలరు.

## నగరంలో ట్రాఫిక్ నిబంధనల అమలుపై సూచనలు, సలహాలు




(మొదటి పేజీ తరువాయి... )

తీవ్రమైన అంతరాయం కలుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వ్యాపార సంస్థలు తమ ప్రాంగణంలోనే కస్టమర్ల కోసం పార్కింగ్ సదుపాయం ఉండేలా చూసుకోవాలని, ఒకవేళ అది సాధ్యపడకపోతే, ట్రాఫిక్‌కు ఆటంకం కలగని చోట మాత్రమే వాహనాలను క్రమబద్ధంగా నిలుపుకోవాలని సూచించారు.ఇది కేవలం ట్రాఫిక్ నిబంధన మాత్రమే కాదు, తోటి పౌరుల పట్ల ప్రదర్శించాల్సిన సామాజిక బాధ్యత అని ఆయన గుర్తు చేశారు.నగర ప్రజలందరికీ ఆయన చేస్తున్న విజ్ఞప్తి ఏమిటంటే ట్రాఫిక్ సిగ్నల్స్,రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.కారు ప్రయాణికులు సీటు బెల్టును ధరించడం అలవాటు చేసుకోవాలి.నో–పార్కింగ్ జోన్లలో వాహనాలను ఉంచరాదు.నిబంధనలను ఉల్లంఘించే వారిపై ఎటువంటి రాజీ లేకుండా కఠిన చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. నిబంధనలు పాటించని వారిపై భారీ జరిమానాలు విధించడమే కాకుండా,వాహనాలను సీజ్ చేయడం, కేసులను నమోదు చేయడం వంటి కఠినమైన నిర్ణయాలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలో ట్రాఫిక్ రహిత, సురక్షిత ప్రయాణాన్ని సాధ్యం చేయడంలో ప్రతి పౌరుడు పోలీసులకు సహకరించాలని ఏసిపి బి. శ్రీనివాసులు కోరారు.చట్టం ముందు అందరూ సమానమేనని,బాధ్యతారహితంగా వ్యవహరిస్తే సహించేది లేదని ఆయన పునరుద్ఘాటించారు.

# రబి ధాన్యం కొనుగోలు హామీతో దీక్ష విరమించిన గోకవరం సర్పంచ్ శీను





- ఎమ్మార్వో బ్రహ్మేశ్వర రావు భరోసా

**కల్లూరు, ఏప్రిల్ 25: ప్రజా జ్యోతి** కల్లూరు మండల పరిధిలోని రబి ధాన్యం కొనుగోలు విషయమై గోకవరం సర్పంచ్ గుగులోతు శీను చేపట్టిన రెండు రోజుల నిరాహార దీక్ష శుక్రవారం ముగిసింది. రైతుల ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని కల్లూరు ఎమ్మార్వో బ్రహ్మేశ్వరరావు పూర్తి హామీ ఇవ్వడంతో సర్పంచ్ శీను దీక్షను విరమించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి గింజను కొనుగోలు చేసే బాధ్యత తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామ రైతుల కోసం సర్పంచ్ చేసిన పోరాటాన్ని పలువురు అభినందించారు. ఎమ్మార్వో హామీతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ 8వ వార్డ్ కౌన్సిలర్ లక్కినేని రఘు, బీఆర్ఎస్ మండల పార్టీ సెక్రటరీ బానోత్ కృష్ణ, ఉప సర్పంచ్ బానోతు కృష్ణ, కొర్లగూడెం సొసైటీ సీఈఓ, గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పర్యవేక్షించిన చింతకాని గ్రామ సర్పంచ్



**చింతకాని ఏప్రిల్25 ప్రజాజ్యోతి ప్రతినిధి :** చింతకాని గ్రామ పంచాయతీ లో ఉపాధి హామీ పథకం లో భాగంగా పనుల ప్రదేశం దగ్గరకి సర్పంచ్ కిలారు మనోహర్ ,ఉప సర్పంచ్ కోలా ఉమారాణి మరియు వార్డు సభ్యులు పొనుగోటి బాబు, గంధసిరి లలిత, కిలారి బాబురావు, షేక్ రహమతుల్లా పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు సందర్శించడం జరిగింది. సర్పంచ్, మాట్లాడుతు కూలీలకు ఎండ ఎక్కువ ఉండటం వలన ఉదయం 6 గంటలకు వచ్చి 10 గంటలకు వెళ్ళండి, మంచి నీళ్లు ఎక్కువగా తాగండి.అని తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఒ ఆర్ ఎస్ పాకెట్స్ ఇవ్వడం జరిగింది.టెంట్, డ్రింకింగ్ వాటర్ సప్లై, ఉన్నాయా లేవా అని చెక్ చేయడం జరిగింది.

## ప్రజా సంక్షేమాన్ని మరిచారా?

- లచ్చన్నగూడెంలో రాజుకుంటున్న ఇరువర్గాల కూల్ వార్
- విద్యుత్ అధికారులకు తలనొప్పిగా మారిన పట్టుదలలు



**వేంసూరు,ఏప్రిల్ 25 ప్రజాజ్యోతి** సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూ రు మండలంలో గల లచ్చన్నగూడెం గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో అధికార కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పురేటి శ్రీనివాస్ పై ఇండిపెండెంట్ గా పోటీ చేసిన పోతురాజు చక్రధర్ రావు 49 ఓట్ల మెజారిటీతో విజయం సాధించిన విషయం పాఠకులకు విదితమే. వైస్ సర్పం చ్ కాంగ్రెస్ అభ్యర్థి గెలుచుకున్న విషయం పాఠకులకు విదితమే.అయితే ఈ గ్రామంలో ప్రజా సంక్షేమానికి రాజకీయ పార్టీల మధ్య జరుగుతున్న కూల్ వార్ గ్రహణంగా మారింది.దీంతో గ్రామంలో అభివృద్ధి కుటుపడుతున్న వైనం అగుపిస్తుంది.యాదవ కులస్తుల వీధికి వెళ్ళే దారి వద్ద విద్యుత్ తీగలు కిందకు వేలాడుతుంటే ప్రమాదం జరగకుండా ఉండాలనే ఆలోచనతో గ్రామ సర్పంచ్ విద్యుత్ అసిస్టెంట్ ఇంజినీర్ గొడ్డటి అంకారావు తో మాట్లాడి నూతన స్తంభం ఏర్పాటు చేయించి అదనపు ఎత్తులో విద్యుత్ తీగలు అమర్చడం కోసం యోచన చేసి విద్యుత్ స్తంభం పాతితే దానిని రాజకీయం చేస్తూ వేసిన స్థంభాన్ని పీకి వేయాలని కొందరు రాజకీయ నాయకులు ఒత్తిడి చేస్తున్నట్లు దీంతో అధికారులకు తలనొప్పిగా మారినట్లు పలువురు వ్యక్తం చేస్తున్నారు. కరవ మంటే కప్పకు కోపం వదలమంటే పాము కు కోపం అన్నచందగా అధికారులు ఆందోళనలో ఉన్నట్లు తెలుస్తోంది.ప్రజా శ్రేయస్సు ను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లు చొరవ చూపించి సమస్యను సానుకూలంగా పరిష్కారం చేయాలని పలువురు అనుకుంటున్నారు.

## శ్రేష్ట జాస్మిన్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం





**మధిర ప్రజా జ్యోతి** పట్టణంలో సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ లొ మధిర సుందరయ్య నగర్ నివాసులైన ఉపాధ్యాయులు కంచిపోగు ఆదాం కొత్తపల్లి ప్రమీల కుమార్తె చిరంజీవి కంచిపోగు శ్రేష్ట జాస్మిన్ (గిఫ్టి) పుట్టినరోజు సందర్భంగా ఈ రోజు వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి కేక్ కటింగ్ పండ్లు స్వీట్లు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి భోజనం అందజేసిన ఆదాం ప్రమీల కి మరియు కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు శ్రేష్టకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మరో నెల రోజుల్లో అందుబాటులోకి మత్కేపల్లి - గోకినపల్లి ఆర్&బి రోడ్డు



**చింతకాని ఏప్రిల్25 ప్రజాజ్యోతి ప్రతినిధి :** ఖమ్మం జిల్లా చింతకాని మండలం మత్కేపల్లి ఆర్&బి రోడ్డునుంచి ముదిగొండ మండలం గోకినపల్లి వరకు రూ.35 కోట్ల వ్యయంతో చేపట్టిన డబుల్ రోడ్ నిర్మాణ పనులు ప్రస్తుతం ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మరో నెల రోజుల్లో ఈ మత్కేపల్లి–గోకినపల్లి ఆర్ &బి రహదారి ప్రజలకు అందుబాటులోకి రానుంది.ఇదే సమయంలో వల్లాపురం గ్రామం లో సీసీ రోడ్డు పనులు మరియు మత్కేపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం కోసం లెవెలింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి.ఈ రహదారి నిర్మాణం పూర్తికావడంతో చింతకాని, ముదిగొండ మండలాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయి. రైతులు, విద్యార్థులు మరియు సాధారణ ప్రజలకు ఈ రహదారి ఎంతో ఉపయోగకరంగా నిలవనుంది.ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క చింతకాని మరియు ముదిగొండ మండలాల ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.ఈ రహదారి నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న ఖమ్మం రోడ్ల భవనాలు శాఖ డీఈ చంద్రశేఖర్ మరియు ఏఈ ప్రవీణ్.

## లారీ ఢీకొని యువకుడు మృతి



**సత్తుపల్లి ఏప్రిల్25(ప్రజా జ్యోతి)** అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతున్న లారీ,ద్విచక్ర వాహనాన్ని ఢీకొని,ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల శీలం పృథ్వీ (25) అనే యువకుడు మృతి వేంసూరు మండలం అడసర్లపాడు గ్రామానికి చెందిన శీలం పృథ్వీ వేంసూరు వైపు నుండి, సత్తుపల్లి ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఎదురుగా వస్తున్న లారీ అతి వేగంగా ఢీకొట్టడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. పృథ్వీ మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వఆసు పత్రికితరలించారు.కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న శీలం పృథ్వీ మృతి చెందడంతో,ఆయన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. పృథ్వీ మరణ వార్త తెలుసుకున్న అడసర్లపాడు గ్రామస్తులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కల్లూరులో జన గణన సర్వేకు సన్నాహాలు

- రూరల్ మున్సిపల్ బృందాలకు శిక్షణ



**కల్లూరు, ఏప్రిల్ 25 : ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనాభా గణన–2027లో భాగంగా మే 11 నుంచి ఇంటింటి సర్వే ప్రారంభం కానుందని కల్లూరు తహసీల్దార్ బ్రహ్మేశ్వరరావు తెలిపారు. శనివారం కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మొదటి దశలో కల్లూరు మండలంలోని రూరల్ సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లకు మూడు రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. మే 11 నుంచి జూన్ 9 వరకు ఇంటి గణన సర్వే. దీనికి ముందు మే 6 వరకు నాలుగు దశల్లో సిబ్బందికి శిక్షణ. ఇండ్ల జాబితా, సభ్యుల వివరాలను హెచ్ ఎల్ ఓ యాప్ ద్వారా డిజిటల్‌గా నమోదు చేస్తారు. ఒక్కో ఎన్యూమరేటర్‌కు 300 ఇళ్లు కేటాయించి, సుమారు 800 మంది జనాభా ప్రాతిపదికన సర్వే పూర్తి చేయాలి. కల్లూరు రూరల్ సిబ్బంది శిక్షణ అనంతరం, కల్లూరు మున్సిపాలిటీలోని మరో రెండు బృందాలకు కూడా శిక్షణ ఇవ్వనున్నట్లు ఎమ్మార్వో పేర్కొన్నారు. సమగ్ర జనాభా లెక్కలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. శిక్షణ అధికారులు ఏ ఎస్ ఓ కవిత సూపర్‌వైజర్లు పోట్రూ మ ధు, ఎం సత్యం టెక్నికల్ అసిస్టెంట్ నరేంద్ర ఉబ్బన, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.


## ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమంలో అన్నదానం



**మధిర ప్రజా జ్యోతి** ఎర్రుపాలెం మండలం నారాయణపురం గ్రామస్తులు.దోమందుల సామేలు ఎలిజిబెత్ రాణి ల మనవడు మనవరాలు దోమందుల విక్రమ్ అన్నప్రాసరన మరియు దోమందల లీసా పుట్టినరోజు వేడుకల సందర్భంగా ..ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమంలో వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మహోన్నతమైన అన్నదానం నిర్వహించారు ఈ సందర్భంగా పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటున్న చిన్నారి లీసాకు మరియు అన్నప్రాసన వేడుక జరుపుకుంటున్న విక్రమ్ కు అభినందనలు తెలియజేస్తూ అన్నదానం నిర్వహించిన వారి కుటుంబ సభ్యులకు మరియు దోమందుల .వంశీ సుకన్యలకు ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లేపల్లి బాబురావు దోమందుల రవి కూరపాటి రామారావు కోట ఇసాక్ బొల్లెపోగు దానియేలు కూరపాటి సూర్య జిల్లేపల్లి విజయరావు కూరపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీబీ చైర్మన్ గా అయిలూరికి అవకాశం కల్పించండి

- ఎర్రుపాలెం మండల ప్రజల అభ్యర్థన



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న, నమ్మకమైన నాయకుడు అయిలూరి వెంకటేశ్వరరెడ్డి సేవలను గుర్తించి ఈసారి కాంగ్రెస్ అధినాయకత్వం ఖమ్మం జిల్లా డీసీసీబీ చైర్మన్ గా ఎంపిక చేయాలని నాయకులు, రైతులు కోరుతున్నారు. ఎర్రుపాలెం మండలంలోని తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అయిలూరి వెంకటేశ్వరరెడ్డి యాభై సంవత్సరాల నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగుతున్నారు. సర్పంచి నుంచి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1981 తక్కెళ్లపాడు గ్రామపంచాయతీ సర్పంచిగా పనిచేశారు. 1987లో ఎర్రుపాలెం తొలి ఎంపీపీ గా ఉన్నారు. 1991 నుంచి 2025 వరకు ఏడు పర్యాయాలు తక్కెళ్లపాడు సహకార సంఘం అధ్యక్షుడుగా తనదైన ముద్ర వేసుకుని అందరి మన్ననలు పొందారు. ఆరు సంవత్సరాలు డీసీసీబీ డైరెక్టర్ గా జిల్లా సహకార సంఘానికి తన సేవలు అందించారు. కాంగ్రెస్ పార్టీకి అయిలూరి వెంకటేశ్వరరెడ్డి ఎనలేని సేవలు అందించారు. ఐదు సంవత్సరాలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా, పది సంవత్సరాలు పీసీసీ సభ్యుడిగా , పన్నెండు సంవత్సరాలు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడుగా పనిచేశారు. ఆయన సేవలను గుర్తించిన అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి భద్రాచలం దేవస్థానం చైర్మన్ పదవికి ఎంపిక చేశారు. 2005 నుంచి 2007 సంవత్సరం వరకు ఆపదవిలో కొనసాగారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో మధిర నుంచి పోటీ చేసిన మల్లు భట్టి విక్రమార్క విజయంలో కీలకంగా పనిచేసారు. అలాగే జిల్లాలో మంత్రులుగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివారెడ్డిలతో సన్నిహిత సంబంధాలు ఉండి.వివాద రహితుడిగా పేరు సంపాదించుకున్న నాయకుడు అయిలూరి వెంకటేశ్వరరెడ్డి ఆయన సేవలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పెద్దలు డీసీసీబీ చైర్మన్ గా ఎంపిక చేయాలని జిల్లా నాయకులు, రైతులు కోరుతున్నారు.

## మండుటెండల్లో అడ్మిషన్ల ప్రచారం ఆపించండి

- ప్రైవేటు ఉపాధ్యాయులు ఎంఈఓ కి వినతి



**సత్తుపల్లి ఏప్రిల్25(ప్రజా జ్యోతి)** సత్తుపల్లిలో కొన్ని విద్యాసంస్థలు గత కొన్ని నెలలుగా తరగతిలో పాఠాలు బోధించాల్సిన ఉపాధ్యాయులను అడ్మిషన్ల కొరకు మండుటెండళ్ళుల్లో వీధుల వెంట తిప్పుతూ , ఇబ్బందులకు గురి చేస్తున్నారని, దీనిపై విచారించి ఆయా యాజమాన్యాలపై చర్య తీసుకోవడం ద్వారా,తమను ఆదుకోవాలని కోరుతూ సత్తుపల్లి మండల ప్రవేట్ టీచర్లు శనివారంసత్తుపల్లి ఎంఈఓ రాజేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. మండుటెండలలో ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురవుతున్నందున విద్యార్థుల కొరకుప్రైవేట్ విద్యాసంస్థల అడ్మిషన్ ప్రచారాన్ని మే నెల ఆఖరి వరకు ఆపే విధంగా చర్య తీసుకోవాలని కోరారు.మండుటెండల్లో మేము అడ్మిషన్ల ప్రచారానికి వెళ్లి అనారోగ్యానికి గురి అవుతున్నాము. ఎండ తీవ్రతను గుర్తించి మా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రచారము నిలిపివేయాల్సిందిగా చర్య తీసుకోగలరని ఎంఈఓ కు వినతి పత్రం అందజేశారు.

››› ప్రచారం నిలిపివేయండి.... ఎంఈఓ.

యాజమాన్యాలు వారు ఉపాధ్యాయులను అడ్మిషన్ల కొరకు మండుటెండల్లో తిప్పటం మానుకోవాలని ఎంఈఓ రాజేశ్వరరావు విద్యా సంస్థల యాజమాన్యాల వారికి తెలియజేశారు.శనివారం ఆయన తన కార్యాలయంలో పాఠశాలల యాజమాన్యాల వారితో సమావేశం నిర్వహించారు. అడ్మిషన్లు పేరిట ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తే , చట్టపరమైన చర్య తీసుకుంటానని హెచ్చరించారు.అడ్మిషన్ల ప్రచారంలో భాగంగా ఇతర పాఠశాలలపై అసత్య ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. సత్తుపల్లి పట్టణంలో సీబీఎస్ఈ గుర్తింపు కలిగినపాఠశాలలు లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపల్ లు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఉపాధి హామీ కూలీలు ఎండలకు అప్రమత్తంగా ఉండాలి

- సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని రామన్నపాలెం గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను ఉద్దేశించి సర్పంచ్ ఏమి రెడ్డి పరమేశ్వరి మాట్లాడుతూ ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉండటం వలన ప్రజల అప్రమత్తంగా ఉండాలని వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి రోజు తగినంత నీరు తీసుకోవాలని కూలీలలో షుగర్ బీపీ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె చూసించారు ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ద్రావణ ప్యాకెట్లను చల్లని త్రాగునీరు టెంట్ తదితర సదుపాయాల్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పర్యవేక్షణ అధికారి మార్కపొడి ప్రభుదాస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి జిల్లెల్ల వెంకట్రామిరెడ్డి వార్డు సభ్యులు వెన్నపూస సరస్వతి జిల్లెల్ల అనంతలక్ష్మి ఆశ వర్కర్ వేల్పుల రత్నకుమారి మాజీ సర్పంచ్ వేల్పుల పాపారావు బొబ్బిళ్ళ పార్టీ మార్క్ రావూరి పెద్దోడు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దోమలను నివారించి మలేరియ లేకుండా చేద్దాం

- జిల్లా మలేరియ అధికారి డా సుబ్బారావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** శనివారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా మలేరియా అధికారి డాక్టర్ సుబ్బారావు ఆధ్వర్యంలో అర్బన్ మలేరియ సిబ్బంది దోమలు పుట్టకుండా , కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా మలేరియ అధికారి ప్రజలకు సందేశాన్ని ఇచ్చారు.దోమల పెరుగుదలను అరికట్టడం వల్ల మలేరియాను అంతం చేయగలమని, ఆరోగ్యం మన హక్కు, దానిని కాపాడుకోవడం మన బాధ్యత అని, మలేరియా నివారణకు పాటించవలసిన ముఖ్యమైన చర్యలు ఇళ్లలో, పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని, నీటి ట్యాంకులు,డబ్బాలు మూతలతో మూసి ఉంచాలని, రాత్రి పూట దోమతెర వినియోగించాలని,దోమల నివారణ కోసం జాగ్రత్తలు పాటిస్తూ దోమలను నివారించే మందులను, మాస్కిటో బ్యాట్ ను వినియోగించాలని, తగిన జాగ్రత్తలు తీసుకుంటే – మలేరియా దూరమవుతుందని, జ్వరం,చలి, వణుకు, ఒళ్లు నొప్పులు, వాంతులు,అలసట వుంటే వెంటనే ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకుని మందులు వాడాలని, మన సంకల్పం –మలేరియా రహిత భారత్ అని, మన చర్యలు, మన రక్షణ ఆరోగ్యకరమైన కుటుంబం –సురక్షితమైన సమాజం అని,మలేరియ రాకుండా ప్రతి ఒక్కరూ కలసి కృషి చేద్దామని, దోమల పెరుగుదలను ఆపుదాం,మలేరియాను నిర్మూలిద్దాం, తగిన జాగ్రత్తలు తీసుకుంటే మలేరియా తప్పక దూరమవుతుందని అయన తెలిపారు. కార్యక్రమంలోహెల్త్ ఎడ్యుకేటర్ వేణు గోపాల్,, హెల్త్ ఇన్స్పెక్టర్ మహ్మద్ మన్నన్, ఇతగాని వెంకటేశ్వర్లు, అర్బన్ మలేరియ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు మహ్మద్ జావేద్ సంతాప సభ

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ, నగర కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు నూతి సత్యనారాయణ, నాగండ్ల దీపక్ చౌదరి ల అధ్యక్షతన నేడు నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు మహ్మద్ జావేద్ సంతాప సభ కార్యక్రమము కలదు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ కేంద్ర మంత్రి వర్యులు,రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి,పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు తదితర ముఖ్య నాయకులు పాల్గొనెదరు.శ్రేణులు అందరు సకాలంలో విచ్చేసి కార్యక్రమమును జయప్రదం చేయగలరు.

## అంబేద్కర్ యూనివర్సిటీ ఈసీ మెంబర్ బలుసుపాటికి మట్టా ఘన సన్మానం



**సత్తుపల్లి ఏప్రిల్25(ప్రజా జ్యోతి)**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ బలుసుపాటి వెంకటేశ్వరావును రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మాట్టా దయానంద్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ శనివారం ఘనంగా సన్మానించారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో సన్మాన గ్రహీత డాక్టర్ బలుసుపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బలహీన వర్గాల బిడ్డకు,ఎంతో ప్రతిష్టాత్మకమైనటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా రావడానికి సహకరించినటువంటి గౌరవ సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. సత్తుపల్లి మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో జన్మించారని తెలిపారు. ఎంతో నిబద్ధత, క్రమశిక్షణ తో చదువుకున్న నేను జేఎన్టీయూ యూనివర్సిటీ లో పి హెచ్ డి ని పూర్తి చేశాను అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో యూనివర్సిటీ నుంచి కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్పర్సన్ రెహనా కమల్,వైస్ చైర్మన్ సుమలత, మార్కెట్ కమిటీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు, చైర్మన్ భాగం నీరజా చౌదరి, గాదె చెన్నారావు వాటి కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచ్ కంచం ద్రౌపది



**చింతకాని ఏప్రిల్25 ప్రజాజ్యోతి ప్రతినిధి :**మత్కేపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి, ఎండ తీవ్రత దృశ్య కూలీలు పనిచేసే చోట టెంట్ , ఫస్ట్ ఎయిడ్ బాక్స్, త్రాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని సిబ్బందికి సూచించారు.ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు పనిచేయాలని తెలియజేయడం జరిగింది.ఈనాటి కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ చైర్మన్ కంచం కోటేశ్వరరావు ,యూత్ సభ్యులు నర్సింశెట్టి చలమయ్య , ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



- **మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్**

**మధిర ప్రజా జ్యోతి** మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ, ప్రతిపక్ష నాయకులు బాధ్యతతో కూడిన రాజకీయ వ్యాఖ్యలు చేయాలని, అభివృద్ధి కార్యక్రమాలను అర్థం చేసుకోకుండా ఆధారరహిత ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. ప్రజలు ఇప్పుడు అన్ని విషయాలను స్పష్టంగా గమనిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రతిపక్ష నాయకుడు కమల్ రాజు తన రాజకీయ ఉనికిని మీడియా హడావిడితో నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారని, సమస్యలపై స్థిరమైన పని చేయడం కన్నా ప్రెస్ మీట్ల ద్వారానే గుర్తింపు పొందాలని చూడటం సరికాదని ఆయన వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వంలో రైతుల పంటల కొనుగోళ్లు, చెల్లింపులు సమయానికి జరగకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన గుర్తుచేశారు. వడ్లు, మొక్కజొన్నలకు సంబంధించిన చెల్లింపులు నెలల తరబడి ఆలస్యమైన పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పంట నష్టం సమయంలో బోనకల్ మండలంలో హెలికాప్టర్ పర్యటనలు చేసి పెద్ద హామీలు ఇచ్చినప్పటికీ, అవి అమలులోకి రాలేదని, రైతులకు ప్రత్యక్షంగా న్యాయం జరగలేదని ఆయన విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో పరిస్థితి పూర్తిగా మారిందని ఆయన అన్నారు. రైతులకు వారం రోజుల్లోపే ధాన్యం కొనుగోలు డబ్బులు, బోనస్‌లు, మొక్కజొన్న చెల్లింపులు అందుతున్నాయని తెలిపారు. ఇది రైతు సంక్షేమానికి ప్రభుత్వ కట్టుబాటును స్పష్టంగా చూపుతోందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పంట కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, అవసరమైన చోట్ల కొత్త కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, బోనకల్, మధిర, ఎరుపాలెం, చింతకాని వంటి ప్రాంతాల్లో రైతుల అవసరాలకు అనుగుణంగా కొనుగోళ్లు జరుగుతున్నాయని వివరించారు. గత ప్రభుత్వంలో ఎకరానికి 20 బస్తాల వరకు మాత్రమే కొనుగోలు చేసి, డబ్బులు కూడా ఆలస్యంగా చెల్లించిన పరిస్థితులు ఉండగా, ప్రస్తుతం ప్రభుత్వం ఎకరానికి 50 బస్తాల వరకు కొనుగోలు చేసి వారం రోజుల్లోపే చెల్లింపులు చేస్తూ రైతులకు న్యాయం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్షాలు అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునే విధంగా విమర్శలు చేయకుండా, రైతులకు జరుగుతున్న మేలును గుర్తించి నిర్మాణాత్మక సూచనలు చేయాలని ఆయన సూచించారు. గత ప్రభుత్వ హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని, కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా వేగంగా ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు. రైతుల సంక్షేమమే ఈ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, సంక్షేమ పథకాలు, కొనుగోలు ప్రక్రియలు, చెల్లింపులు అన్నీ వేగంగా అమలవుతూ రైతులకు నేరుగా లాభం చేకూరుస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పత్తెపరపు సంగయ్య, ఆవుల కిరణ్, సూర్యదేవర కోటేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ నాయకులు తలుపుల వెంకటేశ్వర్లు, షేక్ జహంగీర్, మైలవరపు చక్రి, తోట సాయి, దూదేకుల జానీ తదితరులు పాల్గొన్నారు. మధిరప్రజా జ్యోతి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ★రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధానలక్ష్యం.★ మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతిపక్ష నాయకులు బాధ్యతతో కూడిన రాజకీయ వ్యాఖ్యలు చేయాలని, అభివృద్ధి కార్యక్రమాలను అర్థం చేసుకోకుండా ఆధారరహిత ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. ప్రజలు ఇప్పుడు అన్ని విషయాలను స్పష్టంగా గమనిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రతిపక్ష నాయకుడు కమల్ రాజు తన రాజకీయ ఉనికిని మీడియా హడావిడితో నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారని, సమస్యలపై స్థిరమైన పని చేయడం కన్నా ప్రెస్ మీట్ల ద్వారానే గుర్తింపు పొందాలని చూడటం సరికాదని ఆయన వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వంలో రైతుల పంటల కొనుగోళ్లు, చెల్లింపులు సమయానికి జరగకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన గుర్తుచేశారు. వడ్లు, మొక్కజొన్నలకు సంబంధించిన చెల్లింపులు నెలల తరబడి ఆలస్యమైన పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పంట నష్టం సమయంలో బోనకల్ మండలంలో హెలికాప్టర్ పర్యటనలు చేసి పెద్ద హామీలు ఇచ్చినప్పటికీ, అవి అమలులోకి రాలేదని, రైతులకు ప్రత్యక్షంగా న్యాయం జరగలేదని ఆయన విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో పరిస్థితి పూర్తిగా మారిందని ఆయన అన్నారు. రైతులకు వారం రోజుల్లోపే ధాన్యం కొనుగోలు డబ్బులు, బోనస్‌లు, మొక్కజొన్న చెల్లింపులు అందుతున్నాయని తెలిపారు. ఇది రైతు సంక్షేమానికి ప్రభుత్వ కట్టుబాటును స్పష్టంగా చూపుతోందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పంట కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, అవసరమైన చోట్ల కొత్త కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, బోనకల్, మధిర, ఎరుపాలెం, చింతకాని వంటి ప్రాంతాల్లో రైతుల అవసరాలకు అనుగుణంగా కొనుగోళ్లు జరుగుతున్నాయని వివరించారు. గత ప్రభుత్వంలో ఎకరానికి 20 బస్తాల వరకు మాత్రమే కొనుగోలు చేసి, డబ్బులు కూడా ఆలస్యంగా చెల్లించిన పరిస్థితులు ఉండగా, ప్రస్తుతం ప్రభుత్వం ఎకరానికి 50 బస్తాల వరకు కొనుగోలు చేసి వారం రోజుల్లోపే చెల్లింపులు చేస్తూ రైతులకు న్యాయం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్షాలు అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునే విధంగా విమర్శలు చేయకుండా, రైతులకు జరుగుతున్న మేలును గుర్తించి నిర్మాణాత్మక సూచనలు చేయాలని ఆయన సూచించారు. గత ప్రభుత్వ హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని, కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా వేగంగా ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు. రైతుల సంక్షేమమే ఈ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, సంక్షేమ పథకాలు, కొనుగోలు ప్రక్రియలు, చెల్లింపులు అన్నీ వేగంగా అమలవుతూ రైతులకు నేరుగా లాభం చేకూరుస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పత్తెపరపు సంగయ్య, ఆవుల కిరణ్, సూర్యదేవర కోటేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ నాయకులు తలుపుల వెంకటేశ్వర్లు, షేక్ జహంగీర్, మైలవరపు చక్రి, తోట సాయి, దూదేకుల జానీ తదితరులు పాల్గొన్నారు. కిషోర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతిపక్ష నాయకులు బాధ్యతతో కూడిన రాజకీయ వ్యాఖ్యలు చేయాలని, అభివృద్ధి కార్యక్రమాలను అర్థం చేసుకోకుండా ఆధారరహిత ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. ప్రజలు ఇప్పుడు అన్ని విషయాలను స్పష్టంగా గమనిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రతిపక్ష నాయకుడు కమల్ రాజు తన రాజకీయ ఉనికిని మీడియా హడావిడితో నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారని, సమస్యలపై స్థిరమైన పని చేయడం కన్నా ప్రెస్ మీట్ల ద్వారానే గుర్తింపు పొందాలని చూడటం సరికాదని ఆయన వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వంలో రైతుల పంటల కొనుగోళ్లు, చెల్లింపులు సమయానికి జరగకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన గుర్తుచేశారు. వడ్లు, మొక్కజొన్నలకు సంబంధించిన చెల్లింపులు నెలల తరబడి ఆలస్యమైన పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పంట నష్టం సమయంలో బోనకల్ మండలంలో హెలికాప్టర్ పర్యటనలు చేసి పెద్ద హామీలు ఇచ్చినప్పటికీ, అవి అమలులోకి రాలేదని, రైతులకు ప్రత్యక్షంగా న్యాయం జరగలేదని ఆయన విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో పరిస్థితి పూర్తిగా మారిందని ఆయన అన్నారు. రైతులకు వారం రోజుల్లోపే ధాన్యం కొనుగోలు డబ్బులు, బోనస్‌లు, మొక్కజొన్న చెల్లింపులు అందుతున్నాయని తెలిపారు. ఇది రైతు సంక్షేమానికి ప్రభుత్వ కట్టుబాటును స్పష్టంగా చూపుతోందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పంట కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, అవసరమైన చోట్ల కొత్త కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, బోనకల్, మధిర, ఎరుపాలెం, చింతకాని వంటి ప్రాంతాల్లో రైతుల అవసరాలకు అనుగుణంగా కొనుగోళ్లు జరుగుతున్నాయని వివరించారు. గత ప్రభుత్వంలో ఎకరానికి 20 బస్తాల వరకు మాత్రమే కొనుగోలు చేసి, డబ్బులు కూడా ఆలస్యంగా చెల్లించిన పరిస్థితులు ఉండగా, ప్రస్తుతం ప్రభుత్వం ఎకరానికి 50 బస్తాల వరకు కొనుగోలు చేసి వారం రోజుల్లోపే చెల్లింపులు చేస్తూ రైతులకు న్యాయం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్షాలు అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునే విధంగా విమర్శలు చేయకుండా, రైతులకు జరుగుతున్న మేలును గుర్తించి నిర్మాణాత్మక సూచనలు చేయాలని ఆయన సూచించారు. గత ప్రభుత్వ హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని, కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా వేగంగా ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు. రైతుల సంక్షేమమే ఈ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, సంక్షేమ పథకాలు, కొనుగోలు ప్రక్రియలు, చెల్లింపులు అన్నీ వేగంగా అమలవుతూ రైతులకు నేరుగా లాభం చేకూరుస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పత్తెపరపు సంగయ్య, ఆవుల కిరణ్, సూర్యదేవర కోటేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ నాయకులు తలుపుల వెంకటేశ్వర్లు షేక్ జహంగీర్ మైలవరపు చక్రి తోట సాయి దూదేకుల జానీ తదితరులు పాల్గొన్నారు.